అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి - 04 సంచిక - 318 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 28 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

# దసరా తరవాత రాష్ట్రాలనికి కుకీ ఏనుగులు

- మావటీలతో సహా పంపేందుకు కర్ణాటక అంగీకారం
- డిప్యూటి సిఎం పవన్‌తో కర్ణాటక మంత్రి ఒప్పందం



**అక్షర విజేత, విజయవాడ**

కుంకీ ఏనుగుల అంశంపై ఏపీ-కర్ణాటక ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరింది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే సమక్షంలో ఇరు రాష్ట్రాల అటవీశాఖ అధికారులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కర్ణాటక నుంచి 8 ఏనుగులను ఏపీకి పంపే అంశంపై ఒప్పందం జరిగింది. చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లోని జనావాసాల్లోకి ఏనుగుల సంచారం కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విషయంపై ఇటీవల పవన్‌కల్యాణ్ బెంగళూరు వెళ్లి కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే, అక్కడి అధికారులతో చర్చించారు. కుంకీ ఏనుగులను పంపాలని ప్రతిపాదించగా వారు సానుకూలంగా స్పందించారు. దీనికి సంబంధించిన ఒప్పందం శుక్రవారం జరిగింది. చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలోని జనావాసాల్లోకి ఏనుగుల సంచారం కారణంగా తలెత్తిన ఇబ్బందులను పరిష్కరించేలా కుంకీ ఏనుగులు తేవాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కర్ణాటక వెళ్లి ఆ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో చర్చించగానే ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఏపీలో ప్రస్తుతం 23 శాతం అటవీ ప్రాంతం ఉందని.. ఇది 50 శాతానికి పెంచాలని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అటవీ శాఖ నిర్వహిస్తున్న క్యాంపులో ఉన్న ఏనుగులు వయసు మీరిన కారణంగా ఇబ్బందులు ఎదురువుతున్నాయని వివరించారు. అందుకే అదనంగా కొన్ని కుంకీ ఏనుగులు పంపాలని కర్ణాటకను కోరామన్నారు. వీటి ద్వారా 2లో

### జగన్‌ను తిరుమల వెళ్లకుండా
# అడ్డుకున్నామా

- జగన్‌కు పోలీసులు అలా నోటీసులు ఇచ్చారా
- అబద్ధాల ప్రచారంతో ప్రజలను మోసం చేయలేరు
- తిరుమల పవిత్రతను ఎవ్వరైనా కాపాడాల్సిందే
- జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ సిఎం చంద్రబాబు



**అమరావతి,సెప్టెంబర్27(ఆర్ఎన్ఎ):**
వైకాపా అధినేత జగన్‌ను తిరుమలకు వెళ్ల వద్దని ఎవరూ చెప్పలేదని, ర్యాలీలు, జనసమీకరణలు చేయొద్దని మాత్రమే చెప్పామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల అంశంపై జగన్ చేసిన ఆరోపణలు ఖండించారు. వెలగపూడిలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. నోటీసులు ఇచ్చారు, నిలుపుదల చేశారని ఆరోపిస్తున్నారు.. జగన్‌కు ఏమైనా పోలీసులు నోటీసులు ఇచ్చారా అని ప్రశ్నించారు. జగన్‌ను వెళ్లొద్దని నోటీసులు ఇస్తే.. మీడియాకు చూపించాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు ప్రచారం చేస్తూ.. ప్రజలను ఎందుకు మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఇటీవల తితిదేలో చోటుచేసుకున్న పరిణామాల వల్ల 2

### తిరుమలను అపవిత్రం చేసిన
# ఘనత జగన్‌దే

- అన్యమతస్థులకు తిరుమల ప్రవేశం కల్పించారు
- బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పురందేశ్వరి

2



**విజయవాడ,అక్షరవిజేత,** తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం కల్తీ చేసిందని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అన్యమతస్తులను టీటీడీలోకి తీసుకోవద్దని చెప్పినా కూడా ఆనాడు మాజీ సీఎం జగన్ తమ మాట వినలేదని

### సాగునీటి వ్యవస్థకు
# పునరుజ్జీవం

- సాగు నీటి సంఘాల ఎన్నికలు పూర్తి చేస్తాం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,అక్షరవిజేత,**
రైతు సమస్యలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు సాగునీటి వ్యవస్థకు పునరుజ్జీవం తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు 2లో



### వరదల్లో
# నష్టపోయినా సాయం

- అందకుండా వైసీపీ కార్పొరేటర్ తప్పుదోవ పట్టించారు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఫిర్యాదు
- విజయవాడ 38వ డివిజన్‌కి చెందిన షేక్ నసీమా, షేక్ నగీనా





**అక్షరవిజేత,ఎన్టీఆర్ జిల్లా, ప్రతినిధి :**
విజయవాడ 38వ డివిజన్ కుమ్మరిపాలెం కరకట్ట ప్రాంతానికి చెందిన నసీమా అనే యువతి ఇటీవల వచ్చిన భారీ వరదల వల్ల తమ ప్రాంతంలో 300 ఇళ్లు నీట మునిగిపోయాయనీ, తీవ్రంగా నష్టపోయామనీ ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వినతిపత్రం అందించారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం దగ్గర తమ 2లో

# జగన్‌ను తిరుమల వెళ్లకుండా అడ్డుకున్నామా

భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో భక్తులు ఆందోళనలో ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకూడదనే ఉద్దేశంతో తిరుపతిలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉంది. ఏ మతానికైనా కొన్ని సంప్రదాయాలు, ఆచారాలు ఉంటాయి. తిరుమలకు వెళ్లాలంటే ఎవరైనా ఆచారాలు, నియమాలు పాటించాల్సిందే. ఆచారాలు పాటించకపోతే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి. భక్తులు పవిత్రంగా భావించే క్షేత్రాన్ని రక్షించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇతర మతాలను గౌరవించాలి. సొంత మతాన్ని ఆచరించాలని చంద్రబాబు అన్నారు. ఇంతకుముందు జగన్ నియమాలు ఉల్లంఘించి తిరుమల వెళ్లారు. చాలా మంది డిక్లరేషన్ ఇచ్చి గౌరవంగా దర్శనం చేసుకున్నారు. ఇతర మతాలను గౌరవించడం అంటే.. ఆయా ఆలయాల సంప్రదాయాలను పాటించడమే. బైబిల్‌ను నాలుగు గోడల మధ్యే ఎందుకు చదవాలి.. చర్చికి కూడా వెళ్లి బైబిల్ చదవొచ్చు. చెప్పిన అబద్ధాన్నే పదే పదే చెబుతున్నారు. నెయ్యి కల్తీ జరగలేదని అంటున్నారు. ఏఆర్ డెయిరీ 8 ట్యాంకర్లు పంపింది.. అందులో 4 ట్యాంకర్లు వాడారు. ఈ నివేదిక ఇచ్చింది ఎన్‌డీడీబీ.. మేం కాదు. ఈ నివేదిక దాస్తే మేం తప్పు చేసినట్లే అవుతుంది. నెయ్యి కల్తీ జరగలేదని మీరు ఎలా చెబుతున్నారు. అడల్టరేషన్ పరీక్షకు గతంలో మీరు ఎందుకు పంపలేదు? టెండర్లు పిలిచేందుకు నిబంధనలు ఎందుకు మార్చారో చెప్పాలి? నాసిరకం పదార్థాలతో ప్రసాదాన్ని అపవిత్రం చేశారు. ఈవో చెప్పలేదు.. నివేదికలు లేవు అంటూ అబద్ధాలు చెబుతున్నారు. రామతీర్థం, అంతర్వేది ఘటనలపై ఇప్పటి వరకు విచారణ జరగలేదు. క్రైస్తవుడిని అని ఒప్పుకొన్నాక డిక్లరేషన్ ఇచ్చేందుకు ఇబ్బంది ఏంటి? మీరు చేసిన అబద్ధాలను ఖండించకుంటే అవే నిజమని అనుకుంటారు. తప్పు జరిగినప్పుడు విచారం వ్యక్తం చేయాలి.. ఎదురుదాడి కాదు. స్వామి వారికి మీరు చేసిన అపచారాలు నేను కప్పిపుచ్చాలా? రాజకీయ ముసుగులో నేరస్థులు వస్తే ఇలాంటివే జరుగుతాయని అన్నారు. రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు, అర్హతలు మీకున్నాయా? ఇష్టమైతేనే తిరుమలకు వెళ్లండి లేకపోతే వెళ్లొద్దు. తిరుమలకు వెళ్తే ఆలయ సంప్రదాయాలు పాటించాల్సిందే. అన్య మతస్థులు ఎవరు వచ్చినా తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిందే. భక్తుల మనోభావాలు దెబ్బతీసే హక్కు మీకెవరిచ్చారు. దళితులను ఆలయాల్లోకి రానీయడం లేదని మీకెవరు చెప్పారు? సీఎంగా ఉన్నప్పుడే చట్టాలను ఉల్లంఘించానని ఎలా చెబుతారు? చట్టాలను
సంప్రదాయాలను గౌరవించడంలో మొదటి వ్యక్తిగా సీఎం ఉండాలి. స్వామివారిని రాజకీయాలకు, వ్యాపారాలకు వాడుకోవడం మీరు చేసిన తప్పు. తితిదే అధికారుల నియామకంలో మీరు చేసింది అధికార దుర్వినియోగం. తిరుమలలో తెలిసీ తెలియక పొరపాట్లు చేస్తే సంప్రోక్షణ చేస్తారు. ఈ నెల 23న శాంతియాగం చేశారు. క్వాలిటీ, స్వచ్ఛత పవిత్రత చాలా ముఖ్యం. వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అపవిత్రత జరగకుండా చూస్తాం. కల్తీ ఘటనలో తప్పు చేసిన అందరిపై చర్యలు ఉంటాయని చంద్రబాబు స్పష్టం చేశారు.

# వరదల్లో నష్టపోయినా సాయం

బాధలు తెలుపుకొనేందుకు వచ్చిన నసీమా, ఇతర బాధితుల గురించి తెలుసుకొని వారితో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. ఆమెతోపాటు ఆ ప్రాంతానికి చెందిన నగీనా, విజయ, భవాని, సుధారాణి తదితరులు తామెలా నష్టపోయిందీ వివరిస్తూ, 38వ డివిజన్ కి చెందిన వైసీపీ కార్పొరేటర్ మాత్రం కుమ్మరిపాలెం కరకట్ట ప్రాంతం వరదల వల్ల ప్రభావితం కాలేదని అధికారులను తప్పుదోవ పట్టించారని ఫిర్యాదు చేశారు. తమ ప్రాంతం సేఫ్ జోన్ లో ఉందని నివేదిక ఇవ్వడంతో ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం రాలేదని వాపోయారు. వైసీపీ కార్పొరేటర్ ను నిలదీస్తే ఓట్లు వేసి గెలిపించుకున్న కూటమి ప్రభుత్వాన్ని అడగండి అంటూ తలబిరుసుగా సమాధానం చెప్పి వెళ్లిపోయాడని ఆవేదనతో కన్నీళ్లు పెట్టుకొన్నారు. తోటి వరద బాధితులతో సమంగా ప్రభుత్వం నుంచి పరిహారం అందించాలని కోరారు. ఉప ముఖ్యమంత్రివర్యులు స్పందించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు తక్షణమే వివరాలు పంపించి నసీమా, నగీనా, ఇతర మహిళలు తెలిపిన సమస్యపై తగిన చర్యలు తీసుకొనేలా చూడాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు. 48 గంటల్లో బాధితులను ఆదుకునే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

# సాగునీటి వ్యవస్థకు పునరుజ్జీవం

పేర్కొన్నారు. విజయవాడలో మీడియా వేదిక వద్ద మంత్రి రామానాయుడు మాట్లాడుతూ.. సాగునీటి సంఘాల ఎన్నికలకు అంతా సిద్ధమని, జీవో విడుదలైందని తెలిపారు. నవంబర్ మొదటి వారం నాటికి సాగు నీటి సంఘాల ఎన్నికలు పూర్తి చేస్తామన్నారు. నిర్వీర్యమైన సాగునీటి వ్యవస్థను సాగునీటి సంఘాల ద్వారా రైతుల ప్రాతినిధ్యంతో గాడిలో పెడతామన్నారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో ఇరిగేషన్ వ్యవస్థలో పూడిక, మరమ్మతులు, గేట్లు, గట్ల వంటి వాటికి నిర్వహణ లేదని, పర్యవేక్షణ లేదని ఆయన మండిపడ్డారు. గత వైసీపీ పాలన రైతులకు శాపంగా మారిందన్నారు. నేడు రైతుల ప్రాతినిధ్యంతో ఇరిగేషన్ శాఖ పనిచేస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి చివరి ఎకరం వరకు సాగు నీరు అందేలా సాగు నీటి సంఘాల ప్రాతినిధ్యంతో ఇరిగేషన్ శాఖ ప్రణాళికాబద్ధంగా పని చేస్తుందని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు.

# ఉత్సాహంగా అండర్ 19 త్యేక్వాండో పోటీలు



**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి :**
స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాజీవ్ స్టేడియం లో తెక్వాండో పోటీలు ఉత్సాహంగా సాగాయి. జిల్లా నాలుమూలాల నుంచి వచ్చినవిద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహించగా వారిలో 6గురు బాలురు, 8మంది బాలికలు ఎంపికయ్యారు. వీరు కడపలో వచ్చేనెల 4,5తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని స్కూల్ గేమ్స్ కార్యదర్శి కృష్ణ తెలిపారు.

# దసరా తరవాత రాష్ట్రాలనికి కుకీ ఏనుగులు

మావటీలతో సహా పంపేందుకు కర్నాటక అంగీకారంఏపీలోని చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో ఏనుగుల దాడుల సమస్యను అరికట్టే అవకాశం ఉందని తెలిపారు. సరిహద్దు అటవీ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లింగ్ లాంటి సమస్యలు సంయుక్తంగా ఎదుర్కోవాల్సి ఉంది. అటవీ అంశాలతో పాటు రాష్ట్రాల మధ్య సరిహద్దు సవాళ్లు చాలా ఉన్నాయి.. వాటిని పరిష్కరించుకోవాలి. అటవీ సంరక్షణలో కర్ణాటక ఐటీని కూడా విస్తృతంగా వినియోగిస్తోంది. పర్యటకంగానూ అటవీ ప్రాంతాన్ని సమర్థంగా వినియోగించుకుంటున్నారు. సహజ వనరులను భవిష్యత్ తరాలకు అందించేలా ఇరు రాష్ట్రాలు పని చేయాల్సి ఉందని పవన్ తెలిపారు. దసరా తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మావటిలతో సహా నాలుగు కుంకీ ఏనుగులను పంపడానికి సిద్ధంగా ఉన్నామని కర్ణాటక మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రే తెలిపారు.. ఈ భేటీలో రెండు రాష్ట్రాల అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.. అనంతరం మీడియాతో ఈశ్వర్ బి. ఖండ్రే.. ఈ ఎంఓయూ కి సహకరించిన ఇరు రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.. ఎంఓయూ ద్వారా స్మగ్లింగ్ ను అరికట్టడానికి ఉపయోగపడుతుందన్నారు ఈశ్వర్.. ఏనుగుల దాడి అంశంలో కుంకీ ఏనుగులు బాగా ప్రావీణ్యం కలిగిన మావటీలతో అందిస్తామని వెల్లడించారు.. ఆంధ్రప్రదేశ్‌లో కర్ణాటక మావటీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.. మా దగ్గర ఉన్న ఫారెస్ట్ గవర్నెన్స్ ట్రాకింగ్ టెక్నాలజీ ఏపీకి ఇవ్వడానికి మేం అంగీకరించామని తెలిపారు.. ఎకో టూరిజంలో ఉన్న అవసరాలను మేం గుర్తించి.. రెండు రాష్ట్రాల మధ్య ఒక ఒప్పందానికి వచ్చామని తెలిపారు.. అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడుకోవడం కోసం ఈ



ఎంఓయూ చేసుకున్నాం అన్నారు.. ఇక, కుంకీ ఏనుగులను ఏపీకి పంపించడానికి మేం సిద్ధంగా ఉన్నాం.. దసరా తర్వాత మావటీలతో సహా నాలుగు కుంకీ ఏనుగులను పంపడానికి రెడీగా ఉన్నామని కర్ణాటక మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రే వెల్లడించారు.

# తిరుమలను అపవిత్రం చేసిన ఘనత జగన్‌దే

తమ మాట వినలేదని అన్నారు. తిరుమల గురించి లక్షలాది మంది సంతకాల సేకరణ చేసి ఇచ్చినా జగన్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. బీజేపీ సభ్యత్వ నమోదుపై రాష్ట్రస్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. బీజేపీఅధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక విధానాన్ని ప్రజల కోసం అమలు చేస్తోందని దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. నేడు ఏపీలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో మంచి పాలన సాగుతుందని అన్నారు. 13 జిల్లాల్లో వైసీపీ నేతలకు నచ్చిన వారికి ఇసుక రీచ్‌లు కట్టబెట్టి దోపిడీ చేశారని దగ్గుబాటి పురంధేశ్వరి ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అన్నారు. బీజేపీ ప్రజల పక్షాన నిలబడుతుందని.. వారి కోసం కార్యకర్తలు, ఎన్డీఏ కూటమి నేతలు కలిసి నడవాలని పిలుపునిచ్చారు. కేంద్ర బ్జడెట్‌లో కూడా ఏపీ అభివృద్ధికి మోదీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. పోలవరం నిర్మాణం కూడా పూర్తి చేసి, రైతుల కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. విశాఖపట్నం స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణపై కొంతమంది రాద్ధాంతం చేస్తున్నారని దగ్గుబాటి పురంధేశ్వరి మండిపడ్డారు. స్టీల్ పాంట్‌ను లాభాల బాటలో ఎలా నడిపించాలనే దానిపై ఇటీవల సీఎం చంద్రబాబు కూడా సమీక్ష చేశారని దగ్గుబాటి పురంధేశ్వరి గుర్తుచేశారు. ఇప్పుడు ఉన్న భాగస్వామ్యాన్ని అదే విధంగా కొనసాగిస్తూ.. లాభాల్లో నడిచేలా కార్యాచరణ రూపొందిస్తామని దగ్గుబాటి పురంధేశ్వరి స్పష్టం చేశారు. గతంలో అభివృద్ధి పుల కోసం కేంద్ర ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వాన్ని భూమిని కేటాయించాలని అడిగితే నిరుపయోగమైన భూమిని ఇచ్చారని అన్నారు.

కానీ నిందలు మాత్రం కేంద్ర ప్రభుత్వంపై వేసి జగన్ తప్పుకున్నారని ధ్వజమెత్తారు. ప్రైవేటీకరణ పేరుతో జగన్ ప్రభుత్వం చేసిన అసత్యాలను తిప్పి కొట్టాలని దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే భూమిని కేటాయించారని చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందకుండా నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 13వేల పైబడి పంచాయతీల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకే సమయంలో గ్రామసభలు నిర్వహించారని దగ్గుబాటి పురంధేశ్వరి ప్రశంసించారు.

## మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**23 మంది పై డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో రూ.1,20,000/-లు జరిమానా విధించిన న్యాయస్థానం**

**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:**
జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సెప్టెంబరు 27న వాహనదారులను హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకుగురవ్వడం లేదా ఇతర వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. ఇటువంటి వాహనదారులను కట్టడి చేసేందుకు ప్రతీ రోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగులో ప్రత్యేకంగా డ్రైవ్ చేపడుతున్నామన్నారు. మద్యం సేవించి ప్రమాదాలకు కారకులవుతున్నారన్న విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న న్యాయస్థానాలు కూడా మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నాయన్నారు. విజయనగరం ట్రాఫిక్ సిఐ సూరినాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐలు శంబంగి రవి, లోవరాజు, ఎ.మహేశ్వరరాజు, చిన్నారావులు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 23 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, వారిని న్యాయస్థానం ముందు హాజరుపర్చగా, వారందరికి రూ.1,20,000/- ల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడిరచారన్నారు. వారిలో 7గురికి రూ. 10వేలు చొప్పున జరిమానా విధించారన్నారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు కౌన్సిలింగు నిర్వహించి, రహదారి ప్రమాదాలకు కారకులు కావద్దని, ప్రమాదాలకు గురవ్వద్దని, తమపై ఆధారపడి జీవించే భార్య, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని కౌన్సిలింగు నిర్వహిస్తున్నారని తెలిపారు.



## ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్




**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:**
నెల్లిమర్ల కేంద్రంలోని ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శుక్రవారం తనిఖీ చేశారు. గోదాములకు, గదులకు వేసిన సీళ్లను తెరిపించి పరిశీలించారు. అనంతరం సీళ్లు వేయించారు. ఎన్నికల్లో వినియోగించనవి, రిజర్వులో ఉంచిన ఈవిఎంలను తరలించేందుకు ఎన్నికల కమిషన్‌కు లేఖ రాయాలని ఆర్‌డిఓను కలెక్టర్ ఆదేశించారు. ఈవిఎం గోదాముల ప్రక్కన పల్లపు ప్రదేశంలో నీరు నిల్వ ఉండిపోయి చెరువుల్లా తయారవ్వడంతో, వాటిని డెబ్రిస్‌తో పూడ్చిఎత్తు చేయడం ద్వారా నీరు నిల్వకుండా చర్యలు తసుకోవాలని మున్సిపల్, ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, ఈవిఎంల ఇన్‌ఛార్జి బి.ఉమాశంకర్, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ భాస్కర్రావు, నెల్లిమర్ల తాశిల్దార్ సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ అప్పలరాజు, వైకాపా నాయకులు వర్రి నర్సింహమూర్తి, సముద్రాల రామారావు, శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**అక్షరవిజేత. రామకుప్పం:-**
మండల కేంద్రంలో కెంచనబల్ల పంచాయతీ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న కుప్పం తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మరియు కుప్పం సమన్వయ కమిటీ చైర్మన్ డా. కంచర్ల శ్రీకాంత్ ఎమ్మెల్సీ వంద రోజులలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి ఈ సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రామకుప్పం మండల నాయకులు. మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి. మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి. పట్రా నారాయణ. చలపతి. చిన్ని కృష్ణయ్య. కృష్ణా నాయక్. కామ్ రాజు నాయక్. సుబ్రహ్మణ్యం. బాలు. మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ , బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## జాబ్ మేళాలో 96 మంది ఎంపిక



**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:**
చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారిప్రశాంత్ కుమార్ తెలిపారు. ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో రాజాం గవర్నమెంట్ ఐ.టి.ఐ కాలేజీలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళకి 226 మంది అభ్యర్థులుహాజరైయ్యారు. పలు కంపెనీలకు 74 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు మరో 21 మంది రెండవ రౌండ్‌కు ఎంపిక కావడం జరిగింది. హెటెరో డ్రగ్స్, జస్ట్ డయల్, భారత్ ఫైనాన్స్ ఇన్క్లూషన్ లిమిటెడ్, ఇన్నోవా సోర్సు, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రముఖ కంపనీలు పాల్గొన్నాయి. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 13,000/- నుండి 25,000 వరకు ఇవ్వటం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. జాబ్ మేళాలో ముఖ్య అతిథులుగా కాలేజ్ ప్రిన్సిపల్, భాస్కరరావు, యంగ్ ప్రొఫెషనల్ ఏమ్ .యశ్వంత్ బాబు, ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ కిషోర్‌కుమార్ ప్లేస్ మెంట్ కోఆర్డినేటర్, సి. డాప్ , ప్రశాంత్ కుమార్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, పాల్గొన్నారు.

# వైద్యుల సమస్యలు పరిష్కరించాలి వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జీవివి ప్రసాద్ డిమాండ్





అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం లో గ్రామీణ ప్రాంత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు గత 10 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల పీ.హెచ్.సీ వైద్యాధికారులు డాక్టర్ తెల్లం గంగాధరరావు, డాక్టర్ సిరాజ్ ఉద్దీన్ మాట్లాడుతూ, తమకు సంబందించిన కొన్ని డిమాండ్ల తో అత్యవసర పరిస్థితుల్లో సమ్మెకు దిగామన్నారు. ప్రభుత్వం కొన్ని డిమాండ్లు మాత్రమే అంగీకారించినప్పటికీ, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తమ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె విరమించామన్నారు. ప్రభుత్వ పీ.హెచ్.సీ వైద్యులు చేసిన సమ్మెకు ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగులు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించిందని, ప్రభుత్వం కూడా ప్రజారోగ్యాన్ని కాపాడే పీ.హెచ్.సీ వైద్యుల సమస్యల పట్ల సహృదయంతో అర్ధం చేసుకొని పూర్తి స్థాయిలో సమస్యలన్నీ పరిష్కరించాలని వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్ కోరారు.

# సమైక్యతతో ముందుకు సాగడం ద్వారా వ్యవస్థ మరింత పురోభివృద్ధి సాధ్యం బ్యాంక్ ఆఫ్ బరోడా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సురేంద్రకుమార్

అక్షర విజేత, దేవరపల్లి

దేవరపల్లి మండలం బ్యాంక్ ఆఫ్ బరోడా యర్నగూడెం శాఖ ఆద్వర్యంలో జిల్లాగ్రామీణాభివృద్ధి సంస్థలో విధులు నిర్వహించి విశిష్టసేవలు అందించి చాగల్లు బదిలీ అయిన దేవరపల్లి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఈదూరి శ్రీనివాస్ కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేసి వారికి సత్కారం చేసారుఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ గుడివాడ సురేంద్ర కుమార్ నాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థిక స్వావలంభన కల్పించడానికి స్వయం ఉపాధితో తమశక్తి సామర్థ్యాలు నిరూపించుకుని ప్రగతి సాధించే దిశగా తోడ్పాటు అందించే బ్యాంక్ ఆఫ్ బరోడా సేవలకు ప్రభుత్వ అధికారిగా బాధ్యతల అమలులోనూ లబ్ధిదారుల సంక్షేమానికి వ్యవస్థల సమన్వయానికి ఈదూరి శ్రీనివాస్ చిత్తశుద్ధితో ఆదర్శవంతంగా విశిష్ట సేవలు అందించారని సురేంద్ర



అన్నారుసన్మాన గ్రహీతలు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు రాధామురళి వెంకటరమణ జామయమ్మ రమాదేవి బ్యాంక్ జాయింట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ బ్యాంక్ అధికారులు రామన్ నాగేంద్ర కుమార్ సమీర్ రామకృష్ణ రాజశ్రీ పోసిబాబు డ్వాక్రా యానిమేటర్స్ తదితరులు పాల్గొన్నారు

# రెచ్చిపోతున్న పట్టపగలే ఇసుక మైనింగ్ మాఫియా ప్రాంతాల్లో గుట్టలు మాయం! పి ఎం నంబర్.147. సర్వే నంబర్ 294

## బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు మాట్లాడుతూ

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

హీరేహల్ మండలంలోని జజరకల్ గ్రామంలో ఇసుక మైనింగ్ మట్టి మాఫియా చెలరేగుతోంది. ప్రదేశంలోభారీ యంత్రాలతో దరిదాపు 30 టిప్పర్లతో యథావిధిగా కొనసాగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలు దానికి తోడు అనుబంధంగా అక్రమంగా నడుస్తున్న క్రషర్ కార్యకలాపాలు. పట్టించుకోని రెవెన్యూ అధికారులు మైనింగ్ జియాలజీ అధికారులు.
సహాయ సహకారాలు లేకపోతే అధికారులకు వాటాలు లేకపోతే ఇంత బరితెగించి పట్టపగలు అక్రమ కార్యకర్తలు సాగడానికి వీలు ఉంటుందా. అని తెలిపారు దీనిపై అధికారులు ఎందుకు చర్య తీసుకోవట్లేదు. ఇలాంటి ఆగడాలెన్నో రాయదుర్గం నియోజకవర్గం లో జరుగుతున్న మైనింగ్ ఇసుక మాఫియా అధికారులు వత్తాసు పలుకుతున్నారా. మా దగ్గర ఉన్న అనేకమైన ఆధారాలతో త్వరలోనే మీడియా ముందుకు తీసుకొస్తామంటూ ఆయన తెలిపారు అధికారులు కూడా ఇప్పటికే ఈ విషయంలో కంప్లీట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు బుధవారం మైనింగ్లో బ్లాస్ట్ కూడా జరిగిందన్నారు ఎటువంటి పర్మిషన్ లేకుండా ఇలాంటి అక్రమాలు ఎలా పాల్పడతారు. బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మార్వోకు. డి హీరో హాల్ ఎమ్మార్వో. కంప్లైంట్ కంప్లీట్ ఇవ్వడం కూడా జరిగిందన్నారు వెంటనే చర్యలు చేపడుతాం అన్నారు కచ్చితంగా దీనిపై దృష్టి పెడతామన్నారు. ఇలాంటి అక్రమాలు ఇలాగే కొనసాగితే. మేము ఖచ్చితంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం. అన్నారు స్పందించకపోతే న్యాయ పోరాటానికి సిద్ధమవుతామని ఆయన తెలియజేశారు అవసరమైతే మొత్తం ఆధారాలతో హైకోర్టును సంప్రదిస్తామని. తెలిపారు ఇప్పటికైనా మైనింగ్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు కోరారు సహజ వనరులు ఇలా దోచుకుంటూ పోతా ఉంటే. ప్రభుత్వానికి ప్రజలకు



ఎంతో నష్టం జరుగుతుంది అన్నారు దీని వెనక ఉన్న అధికారులైతే కావచ్చు నాయకులు అయితే కావచ్చు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు నియోజకవర్గంలో జరగకుండా



చూడాలని దీని వెనక ఉన్న ప్రతి ఒక్కరినీ శిక్షించాలని. ఆయన కోరారు

# దేవరపల్లి సొసైటీ.ఈ ఏడాది నికర లాభం 44,54,42057 రూపాయలు పర్సన్ ఇంచార్జ్ కె ఉషారాణి

అక్షర విజేత, దేవరపల్లి

గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం నాడు సొసైటీ భవనం నందు జరిగింది ఈ కార్యక్రమానికి సొసైటీ అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ కే ఉషారాణి అధ్యక్షతన జరిగింది. సంఘ కార్యదర్శి కల్లూరి సత్య శ్రీనివాస్ శర్మ 2023. 2024 వార్షిక నివేదికను సంఘ సభ్యులకు తెలియజేశారు.ఈ సంవత్సరం చేయబడిన ఇతరవరిధాన్యంవ్యాపారముల వివరాలుకొనుగోలు మార్చి నెలలో రబీ: 63,19,384/-ప్రస్తుతం సంఘం ద్వారా సభ్యులకు అందించుచున్న సేవలు, సదుపాయములు: సంఘం ద్వారా రైతులకు అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక అప్పులు, బంగారు నగలహామీపై అప్పులను మరియు సొగాకు బ్యారనుపై టై అప్ అప్పులు ఇచ్చుచున్నాము. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు మరియు నిత్యావసర వస్తువులనుసరసమైనధరలకుఅందించుచున్నాము. ప్రతి సం.ము నవంబరు 14 వ తేదీన బాలల దినోత్సవము మరియు సహకారవారోత్సవముల సందర్భముగా సంఘ పరిధిలోని గ్రామాలలో గల డిగ్రీ మరియు ఇంటరుమరియు 5 వ తరగతి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకుబాహుమతులను అందిస్తున్నామన్నారు.గ్రామస్తులకు శుద్ధి చేయబడిన మంచినీటిని అతి తక్కువ ధరకు పంపిణీ పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. సంఘం ద్వారా బియ్యం విక్రయ కేంద్రం ప్రారంబించి ప్రముఖ బ్రాండ్ల బియ్యం సరియైనతూకం, సరసమైన ధరకు సరఫరా చేయుచున్నాము.సంఘ అభివృద్ధికి సహకరించుచున్న రైతు సోదరులకు, సహకారశాఖ,వ్యవసాయభాధికారులకు, డి.సి.సి.బ్యాంకు చైర్మన్ మరియు బ్యాంకు అధికారులకు, యర్నగూడెండి.సి.సి.బి. బ్రాంచి సిబ్బంది, సంఘ సిబ్బందికి, సొసైటీ అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ కె ఉషారాణి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్ పర్సన్ కవల శ్రీనివాస్, కరుటూరి శ్రీనివాస్, కొండపల్లి దొరయ్య, సుంకర సుబ్రహ్మణ్యం, కవల బాబూరావ్, సంఘ సభ్యులు, రైతులు సొసైటీ సిబ్బంది గుడ్ల వెంకటేశ్వరరావు, పసుపులేటి రాధాకృష్ణ, శ్రీనివాస్, రమేష్ మణికంఠ తదితర సిబ్బంది సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# సాధికారత సాధిస్తేనే. ముందుకు వెళ్తాం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

పట్టణంలోని శుక్రవారం కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలలో మహిళకు పురోగతి చదువుల్లో రాణించి ఆర్థిక సాధికారత సాధించినప్పుడే మహిళా ప్రగతి సాధ్యమవుతుంది అన్నారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి పేర్కొన్నారుదజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి బేటి బచావో బేటి పడావో బాల్య వివాహాల అనర్థాలు పి సిపిఎన్ డిటి చట్టం గురించి విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కిశోర బాలిక వయసు నుండి కూడా ఆరోగ్య అలవాట్లతో ముందుకు పోవాలని బాలికల పట్ల జరుగుతున్న వివక్ష పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు 18 ఏళ్ల వయసు తర్వాత సొంత కాళ్ళ మీద నిలబడి అనంతరం వివాహం గురించి ఆలోచించాలని కోరారు లైంగిక దాడులు ఏమాత్రం జరిగిన ఉపేక్షించరాదని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు చెప్పాలన్నారు ఆడపిల్లల సంఖ్య రోజు రోజుకు తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశమని ఆడపిల్లలకు సమాన హక్కులు ఉంటాయని సమాన అవకాశాలు రాజ్యాంగం కల్పించిందని గుర్తుంచుకోవాలన్నారు బాల్య వివాహాలు జరుగకుండా తల్లిదండ్రులను ఒప్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారులు త్యాగరాజు గంగాధర్ వైద్యులు. కంచె లక్ష్మీనారాయణ. రాజేంద్రప్రసాద్ అజర్ మాధవ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు



## తవ్వేస్తాం దోచేస్తాం. పట్టపగలే రెచ్చిపోతున్న మైనింగ్ మట్టి మాఫియా

## జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు. ఫిర్యాదు చేసిన

# చిందనూరు నాగరాజు బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి

### ప్రాంతాల్లో గుట్టలు మాయం!

### పి ఎం నంబర్.147. సర్వే నంబర్ 294





**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
హీరేహల్ మండలంలోని జజరకల్ గ్రామంలో మైనింగ్ మరియు మట్టి మాఫియా చెలరేగుతోంది. ఈ ప్రదేశంలోభారీ యంత్రాలతో దాదాపు 30 టిప్పర్లతో యథావిధిగా కొనసాగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలు దానికి తోడు అనుబంధంగా అక్రమంగా నడుస్తున్న క్రషర్ కార్యకలాపాలు. పట్టించుకోని రెవెన్యూ అధికారులు మైనింగ్ జియాలజీ అధికారులు. సహాయ సహకారాలు లేకపోతే అధికారులకు వాటాలు లేకపోతే ఇంత బరితెగించి పట్టపగలు అక్రమ కార్యకలాపా లు సాగడానికి వీలు ఉంటుందా. అని తెలిపారు దీనిపై అధికారులు ఎందుకు చర్య తీసుకోవట్లేదు. ఇలాంటి ఆగడాలెన్నో ఆయన తెలిపారు రాయదుర్గం నియోజకవర్గం లో జరుగుతున్న మైనింగ్ ఇసుక మాఫియా అధికారులు వత్తాసు పలుకుతున్నారా. మా దగ్గర ఉన్న అనేకమైన ఆధారాలతో త్వరలోనే మీడియా ముందుకు తీసుకొస్తామంటూ ఆయన తెలిపారు అధికారులకు కూడా ఇప్పటికే ఈ విషయంలో కంప్లీట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు మైనింగ్ బ్లాస్టింగ్ కూడా జరుగుతున్నాయి. ఎటువంటి పర్మిషన్ లేకుండా ఇలాంటి అక్రమాలు ఎలా పాల్పడతారు. బహుజన్ సమాజ్ పార్టీ . డి హీరో హాల్ ఎమ్మార్వో. వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు వెంటనే చర్యలు చేపడుతాం అన్నారు కచ్చితంగా దీనిపై దృష్టి పెడతామన్నారు. కానీ అక్రమాలు ఇలాగే కొనసాగుతున్నాయి. కొనసాగితే. ఖచ్చితంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం. అన్నారు స్పందించకపోతే న్యాయ పోరాటానికి సిద్ధమవుతామని ఆయన తెలియజేశారు అవసరమైతే మొత్తం ఆధారాలతో హైకోర్టును సంప్రదిస్తామని. తెలిపారు ఇప్పటికైనా మైనింగ్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు విమర్శించారు ఇలా దోచుకుంటూ పోతా ఉంటే. ప్రభుత్వానికి ప్రజలకు ఎంతో నష్టం జరుగుతుంది అన్నారు దీని వెనక ఉన్న అధికారులైతే కావచ్చు నాయకులు అయితే కావచ్చు. వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందించామని ఆయన తెలిపారు నియోజకవర్గంలో. ఇలాంటి అక్రమాలు. జరగకుండా చూడాలని దీని వెనక ఉన్న ప్రతి ఒక్కరినీ శిక్షించాలని. ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కుళ్లాయప్ప పట్టణ ఉపాధ్యక్షుడు జిలాన్ భాష

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో

# వంశీకృష్ణ శ్రీనివాస్



**అక్షర విజేత విశాఖ బ్యూరో::** వంద రోజులలో ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, నియోజకవర్గం లో 41 42 వార్డులలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సంక్షోభంలో ఉన్నప్పటికీ అభివృద్ధిలో ముందుకు వెళు న్నామని అన్నారు, అలాగే రానున్న రోజులలో నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజలకు వివరించారు, ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి కరపత్రాలను అందజేసి అభివృద్ధి పనుల కోసం వివరించారు, మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేస్తుందని అన్నారు, అన్న క్యాంటీన్లు ప్రారంభం, ఉద్యోగస్తులకు జీతాలు, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ, పంచాయితీ అభివృద్ధి వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అతి తక్కువ కాలంలో చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని వంశీకృష్ణ అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ సుధాకర్, జనసేన నార్త్ ఇన్చార్జ్ ఉషా కిరణ్, సౌత్ ఇంచార్జ్ శివప్రసాద్ రెడ్డి, బిజెపి సౌత్ ఇంచార్జ్ అత్తిలి శంకర్రావు, కూటమి వార్డు అధ్యక్షులు మధుబాబు, ఆంథోని శంకర్,సంజీవరావు, నాగమణి, రమణ, గోవిందు, కూటమి శ్రేణులు జుబేర్, భానోజీ రావు, అలేఖ్య కృష్ణ, గవర రమణ, జోనల్ కమిషనర్ రాము ఏపీ డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

జగన్ మోహన్ రెడ్డి తిరుమల వెళ్లడం మంచిది కాదు

## భక్తుల మనోభావాలు దెబ్బతీయడం సరికాదు

## -జిల్లా కన్వీనర్ బి వెంకటరమణ బాబు మాట్లాడుతూ

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని శనివారం తిరుమల వెళ్లడం మంచిది కాదని వెంకటరమణ బాబు పత్రికా ప్రకటన లో తెలిపారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ జరిగి ప్రసాదాలు అపవిత్రం చేసిన వ్యవహారం పక్క కాక రేపుతోంది అని, ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో,దీనికి కారణం గత ప్రభుత్వం నిర్వాకమేనని,గత పాలకుల వ్యవహారశైలి కారణం అని నిందారోపణలు ఉన్న ఈ సమయంలో నిజానిజాలు నిగ్గు తేలి అసలు దోషులు ఎవరో తెలియనంత వరకు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంలో జగన్ మోహన్ రెడ్డి అలా వెళ్లడం భక్తుల మనోభావాలను రెచ్చగొట్టడమే అని, సనాతన భారతీయ ధర్మాన్ని, సంస్కృతిని అవమానించడమేనని అన్నారు. ఈ అంశంపై యావత్ ప్రపంచ శ్రీవారి భక్తులు ఆవేశం మనోవేదనలో ఉన్నారని, జగన్ మోహన్ రెడ్డి తిరుమల పర్యటనపై జనాగ్రహం ఉందని, అన్నారు ఈ సమయంలో వెళ్లకూడదని ఒకవేళ జగన్ మోహన్ రెడ్డి వెళ్ళితే శాంతి భద్రతల సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి అన్నారు. నిజానిజాలు తేలి అసలు దోషులు ఎవరో తేలేవరకు ఈ వ్యవహారాన్ని జగన్ మోహన్ రెడ్డి రాజకీయాలకు వేదికగా వాడుకోవడం మంచిది కాదని అలాగే పర్యటన రద్దు చేసుకోవాలని విమర్శించారు.గొడవలు జరిగే అవకాశాలు ఉన్నాయి అని తద్వారా శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది అని తెలిపారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి పర్యటనలకు అనుమతి ఇవ్వకుండా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని,అలాగే ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. దర్యాప్తు మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.




## వసతిగృహాల్లో మెనూ ప్రకారం ఆహారం అందించి తీరాలి: ప్రత్తిపాటి

# వంకాయలపాడు గురుకుల పాఠశాలలో ప్రత్తిపాటి ఆకస్మిక తనిఖీ

**అక్షర విజేత వంకాయలపాడు** ప్రభుత్వ వసతి గృహాల్లో మెనూ ప్రకారం ఆహారం అందించి తీరాలని అధికారులను ఆదేశించా రు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. నాణ్యమైన ఆహారంతో పాటు నెలరోజుల్లోపు విద్యార్థుల హాస్ట ళ్లలలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించాలని స్పష్టం చేశారు. యడ్లపాడు మండలం వంకాయలపాడులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను శుక్రవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇటీవల పదో తరగతి విద్యార్థులు గోడ దూకి పారిపోయిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. పారిపోవడానికి కారణాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు నాణ్యమైన ఆహారం, మంచినీళ్లు సరిగా అందించడం లేదని, అన్నంలో పురుగులు ఉంటున్నాయని, మరుగుదొడ్లు శుభ్రం చేయడం లేదని ఎమ్మెల్యేతో సమస్యలు ఏకరవు పెట్టారు. బల్లలు, ఫర్నీచర్ లేదని, ఆటలు ఆడుకోవడానికి మైదానం కూడా లేదని, బోధన కూడా సక్రమంగా ఉండట్లేదని ప్రత్తిపాటికి వివరించారు. అన్నీ సావధానంగా ఉన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి నెలరోజుల్లో సమస్యలన్ని పరిష్కరించాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్‌ను హెచ్చరించారు. విద్యార్థులకు అందిస్తున్న అన్నం, కూరలను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ మెనూ పరంగా ప్రతిరోజూ విద్యార్థులకు అల్పాహారం, భోజనం అందించాలని ఆదేశించారు. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్‌కు ప్రభుత్వం కేటాయించిన క్వార్టర్స్‌లోనే ఉండి విద్యార్థుల సంరక్షణ చూడాలని సూచించారు. పాత ప్రభుత్వం వాసనలుంటే అధికారులు వెంటనే వదిలించుకోవాలని, భోజనం నుంచి బోధన, సౌకర్యాల వరకు ఎక్కడా లోటు రానివ్వకు ండా హాస్టళ్లను ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు.



# ప్రైవేట్ క్లినిక్లపై తనిఖీలు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న ప్రైవేట్ క్లినిక్లపై శు క్రవారం డిఎం అండ్ హెచ్ ఈ. బి. దేవి తనిఖీలు నిర్వహించారు. పర్మిషన్లు లేని ప్రైవేట్ క్లినిక్లను సీజ్ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ క్లినిక్ నిర్వహించువారు తప్పనిసరిగా పర్మిషన్లు ఉండాలని లేనిపక్షంలో సీజ్ చేస్తామని తెలిపారు. అర్హత లేకుండా వైద్యం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబి బర్ధన్ శత జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**చిలకలూరిపేట నియోజకవర్గ సిపిఐ సమితి ఆధ్వర్యంలో బర్ధన్ చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు**

**అక్షర విజేత చిలకలూరిపేట**
చిలకలూరిపేట సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ శత జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి పే లూరి రామారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబురావు, సిపిఐ పట్టణ మాజీ కార్యదర్శి తన్నీరు వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి గోపి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు తోట నరసింహ, షేక్ జాన్వి తదితరులు పాల్గొన్నారు.



## నియోజవర్గ టిడిపి కస్టర్లు, యూనిట్ ఇన్చార్జులు, ఏజెంట్లల సమావేశం......

# శాసనసభ్యురాలు దివ్య.



అక్షర విజేత కోటనందూరు.
తుని నియోజకవర్గ టీడీపీ కస్టర్లు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఏజెంట్ల సమావేశం స్థానిక సాయి ఫంక్షన్ వేదికలో శుక్రవారం జరిగింది .ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య సెమినార్ ను ప్రారంభించారు. మన ప్రభుత్వ వంద రోజుల పాలనను చూసిన ప్రజలకు గట్టినమ్మకం ఏర్పడిందన్నారు.వంద రోజుల పాలనను ప్రజల ముందుకు తీసుకెళ్ళిన కార్యకర్తలు భారీ సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేసి చరిత్రను తిరగరాయాలని కోరారు.టీడీపీ టెక్నకల్ ప్రతినిధి శివ యాప్ ద్వారా సభ్యత్వ నమోదు ప్రక్రియను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు ఈసమావేశంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, చింతంనీడి అబ్బాయి, ఇనుగంటి సత్యనారాయణ,మండల టీడీపీ అధ్యక్షులు గాడి రాజబాబు, చొక్కా అప్పారావు,అప్పన రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం మాజీ మంత్రి పేర్ని నాని క్షమాపణ చెప్పాలి

## జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట:ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్?పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి పేర్ని నాని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు అభిమానులను, జనసేన కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు వరకూ ఎన్నో సవాళ్లు, రాజకీయ సన్యాసం వంటి ప్రేలాపనలు పేలి, ఎన్నికల తర్వాత తోకముడిచింది చాలక, మళ్లీ పవన్‌కల్యాణ్‌ను ఏకవచనాలతో సంభోదిస్తూ ఇష్టానుసారం విమర్శలు చేస్తే జనసైనికులు ఏమాత్రం సహించే స్థితిలో లేరన్నారు.ఏమాత్రం పరివర్తన లేకుండా కుట్రపూరిత రాజకీయాలుపవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించిన నెయ్యి కల్తీ వివాదంపై ఆధారాలతో సహా బయటకు వస్తే.. దానికి జగన్ సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారని, వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేసి విమర్శలకు దిగుతున్నారని బాలాజి ఆరోపించారు. తిరుమలలో జరిగిన అపచారానికి సంబంధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్ష చేపట్టి, సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని పిలుపు నిస్తే, మాజీ మంత్రి పేర్ని నాని పవన్‌పై అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారికి భక్తులు నిలువుదోపిడీ ఇస్తుంటే గత ప్రభుత్వంలో మాత్రం స్వామివారినే నిలువుదోపిడీ చేశారని ఆరోపించారు. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించడం ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన మాజీ సీఎం జగన్‌తో పాటు వైసీపీ నాయకులను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఏమాత్రం పరివర్తన లేకుండా కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్న వైసీపీ నాయకులు ప్రజాతిరుగుబాటుతో కొట్టించుకునే పరిస్థితులు తెచ్చుకోవద్దంటూ హితవు పలికారు. తిరుమల ప్రసాదం కల్తీ విషయంలో బాధ్యులైన ఏ ఒక్కరూ తప్పించుకోలేరని, చట్టప్రకారం కఠిన శిక్ష అనుభవించక తప్పదని స్పష్టం చేశారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం...వంద రోజుల్లో హామీలను నెరవేర్చిన ప్రభుత్వం...

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు...





అక్షరవిజేత,భీమవరం :
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం గునుపూడిలో కూటమి ప్రభుత్వం వంద రోజుల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన " ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అందరూ ఆరోగ్యవంతమైన జీవితం సాగించవచ్చని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ వంద రోజులు ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. ఫించన్ రూ 4 వేలకు పెంపు, మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్లు వంటి హామీలను అమలు చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం రైతులకు బకాయిలు విడుదల చేసిందన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా అడుగులు వేస్తూ సీఎం చంద్రబాబు ప్రజా సంక్షేమా న్ని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనతో రాష్ట్ర ప్రజలకు ఎంతో దగ్గరైందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 100 రోజు ల్లోనే నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదని, సామాజిక పింఛన్ల మొత్తం పెంపు, డీఎస్సీ ప్రకటన, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ తదితర హామీ లను అమలు చేశామన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు మెంటే పార్ధ సారధి, రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వ రరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, ఎఎంసి మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు, మెరగాని నారాయణమ్మ, జనసేన మండల అధ్యక్షులు మోకా శ్రీనివాస్, బ్యాంక్ బాబీ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, బదరాల పుల్లేశ్వ రరావు, కొప్పినిడి శ్రీనివాస్, ఇందుకూరి సుబ్రమణ్యం రాజు, కాయిత సురేంద్ర, సురేష్, యర్రంశెట్టి రాజేష్, కే మహేష్, వడ్డీ మహేష్, టి.రమేష్, గుణ్ణం శ్రీను, మీసాల జయరాజ్, గంటా రాజ్ కుమార్, త్రినాధ్ రావు, పరుచూరి నాగేశ్వ రరావు, విజ్జురోతి రాఘవులు, గంటా త్రిమూ ర్తులు, నసీమ బేగం, కొండ్రు శ్రీనివాస్, నల్లం చిట్టిబాబు, రెడ్డి సత్తిబాబు, షబినా బేగం, మీనాక్షి ,దొంగ వెంకటేశ్వరావు, నల్లం గంగాధర్, జనసేన టీడీపి బిజెపి నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారాలపై ఉక్కు పాదం.....రూరల్ సీఐ చెన్నకేశవరావు.



అక్షర విజేత కోటనందూరు.
తుని రూరల్ సర్కిల్ పరిధిలో జాతీయ రహదారిని అడ్డాగా మార్చేసి కొంతమంది అక్రమార్కులు అనధికారిక వ్యాపారాలను సాగించేవారు.అయితే అక్రమ వ్యాపారాలపై రూరల్ సీఐ చెన్నకేశవ రావు ఉక్కు పాదం మోపారు.బ్లాక్ ఆయిల్ వంటి అక్రమ వ్యాపారాలపై సీఐ దేగ కన్నేసిఉంచారు.ఎలాంటి చీకటి వ్యాపారాలు చేస్తే చట్టపరమైన చర్యలకు వెనకాడేదీ లేదని సీఐ చెన్నకేశవ రావు హెచ్చరించిన నేపధ్యంలో అక్రమార్కులు తమ స్థావరాలను సరిహద్దులు దాటి తరలిస్తున్నారు.

## వందే భారత్ ఎక్స్ప్రెస్ ట్రైన్ కు అన్నవరం స్టాప్ కల్పించాలి....ఎమ్మెల్యే దివ్య.

అక్షర విజేత కోటనందూరు.
వందే భారత్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ కు అన్నవరంలో స్టాప్ కల్పించాలని తుని ఎమ్మెల్యే యనమల దివ్య కోరారు.ఇందు కోసం రైల్వే మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరిపి అన్నవరంలో హాల్ట్ ఏర్పాటు చేయాలని ఆమె కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగేళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ లను కోరారు.ఈమేరకు ఇరువురు పార్లమెంటు సభ్యులకు తుని ఎమ్మెల్యే యనమల దివ్య లేఖ రాశారు.ప్రసిద్ద పుణ్యక్షేత్రాలయిన అన్నవరంశ్రీవీరవెంకటసత్యనారాయణ స్వామి, తలుపులమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకురోజూ లక్షలాది మంది భక్తులు వస్తుంటారని తన లేఖలో పేర్కొన్న యనమల దివ్య వందే భారత్ హాల్ట్ అవసరాన్ని ఎంపీల దృష్టికి తీసుకెళ్ళారు.ద



## అనంతపల్లి సబ్ రిజిస్టర్ వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



అక్షర్ విజేత, దేవరపల్లి
తూర్పుగోదావరి జిల్లా గోపాల పురం నియోజకవర్గం నల్లజర్ల మండలం అనంతపల్లి సబ్ రి జిస్టర్ గా ఈ వెంకటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు చేప ట్టారు. ఈయన బదిలీలో భాగంగా కొవ్వూరు నుండి అనంతపల్లి సబ్ రిజిస్టర్ వచ్చారు. ఆయన్ను రిజిస్ట్ ఆఫీస్ సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.


## స్వర్ణాంధ్రప2047 మండల స్థాయి పోటీలు నిర్వహణ విద్యార్థులకు బహుమతులు ప్రధానం

## ఎంఈఓ ఎం తిరుమల దాసు, కె ఆర్ ఎస్ ఎస్ వి అప్పారావు

అక్షర విజేత, దేవరపల్లి
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లిలో స్వర్ణాంధ్ర 2047 మండల స్థాయి .వ్యాస రచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో దేవరపల్లి శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి. ఎస్ చైతన్య. శ్రీ మొదటి స్థానం శ్రీ చైతన్య హై స్కూల్ దేవరపల్లి కి చెందిన ఎస్. సాయి ఆశ్రిత రెండవ స్థానం, దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్ రూపేష్ మూడవ స్థానము లో గెలుపొందారు..వక్తృత్వ పోటీల నందు శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి ఏ వైష్ణవి, మొదటి స్థానం ఎస్ లాస్య శ్రీ, రెండో స్థానం ఏఎస్ఎన్ఆర్ జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన విద్యార్థి టీ లావణ్య మూడవ స్థానంలో గెలుపొందినట్లు ఎంఈఓ లు ఎం తిరుమల దాసు, ఆర్ఎస్ వి వి అప్పారావులు తెలిపారు గెలుపొందిన విద్యార్థులకు అభినందనలను తెలియజేశారు వీరందరూ ఈనెల 30వ తేదీజిల్లా స్థాయి పోటీలు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జరుగుతాయని ఈ పోటీలకు తప్పక హాజరుకావాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ కు కోటిరూపాయల విరాళం ఇచ్చిన సాగర్ గ్రంధి ఆక్వా ఎక్స్ పోర్ట్స్ కంపెనీ....

అక్షరవిజేత,భీమవరం:
ఇటీవల విజయవాడలో సంభవించిన వరదల నేపథ్యంలో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులు కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపు నందుకుని సాగర్ గ్రంధి ఆక్వా ఎక్స్ పోర్ట్స్ కంపెనీ నుండి గ్రంధి బాలాజీ, గ్రంధి చల్లా రావులు కోటి రూపాయల విరాళాన్ని అమరావతిలోని సెక్రటేరియట్ లో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ విజయవాడలో వరదల నేపథ్యంలో ప్రజలు సర్వం కోల్పోయారని, వారిని ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావడం అభినందనీయమని, ఈ సందర్భంగా గ్రంధి బాలాజీని, చల్లారావులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే పాశెం సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బీదా రవిచంద్రన్లు పాల్గొన్నారు.



# కొత్త ఆలోచనలతో నూతన అంశాలు వెలుగులోకి తీసుకురావాలి....!

**అక్షరవిజేత,భీమవరం :**

కొత్త ఆలోచనలతో సాధన చేసి కొత్త అంశాలు వెలుగులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ విద్యార్థులకు ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్ సిహెచ్ సుబ్రమణ్యం పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఇంజనీరింగ్ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు " కాన్సెప్ట్ టు క్రియేషన్" అనే అంశంపై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహిం చారు. కార్యక్రమానికి ఇంజనీరింగ్ కెమిస్ట్రీ హెడ్ డాక్టర్ పి భవాని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ సుబ్రమణ్యం మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు కోర్ గ్రూపునకు సంబంధించి సివిల్, ఎలక్ట్రికల్ ,మెకానికల్ ఒకరినొకరు పరిశోధనా అంశాలపై చర్చించుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చును అన్నారు. ఇప్పుడు ప్రతి సబ్జెక్టు ఏఐతో ముడిపడి ఉందని విద్యార్థులు గమనించాలని సూచించారు. మొదటి సంవత్సరం స్థానికంగానూ ,రెండవ సంవత్సరం మూడవ సంవత్సరం ఇంటెన్షిప్పులు బయటకు వెళ్లి బాగా చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని ఆయన విద్యార్థులకు నొక్కి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఐఐటీలలో ఇంటెన్షిప్ చేస్తే వారికి కేంద్ర ప్రభుత్వం 15,000 రూపాయలు స్టైఫండ్ అంది స్తుందని దీనినీ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చూసించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ ఆటోమొబైల్ ఉత్పత్తులన్నీ మల్టీ డిస్పైనరితో బయటకు వస్తున్నాయని దీనిని విద్యార్థులు



గమనించాలని సూచించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణ మరాజు మాట్లాడుతూ మంచి ఇంటెన్షిప్లు చేసిన విద్యార్థిని విద్యార్థులు లక్షల వేతనంతో ఉద్యోగాలు సంపాదించు కుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కెమిస్ట్రీ హెడ్ డాక్టర్ పి భవాని మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటినుంచే చదువులో ఒక గమ్యాన్ని ఒక లక్ష్యాన్ని ఏ విధంగా నిర్దేశించుకోవాలో మేధావులు అందిస్తున్న సూచనలు ఆచరించి లక్ష సాధనలో విజయం సాధిం చాలని ఆమె సూచిం చారు. కార్యక్రమంలో డాక్టర్ వేణు రెడ్డి, డాక్టర్ డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డికి పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు.

**(అక్షర విజేత ప్రతినిధి కర్నూల్)**

చంద్రబాబు నాయుడు నియమించిన ఈ పదవీని భాధ్యతగా తీసుకొని పని చేస్తా...పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు కష్టం వస్తే అండగా నిలుస్తా...–ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్)ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్" గా నియమితులై డోన్ కు మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా డోన్ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. నందమూరి తారక రామారావు గారి విగ్రహము నుండి పాత బస్టాండ్ మీదుగా ఇంటికి చేరుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి నందమూరి తారక రామారావు విగ్రహమునకు, పొట్టి శ్రీరాములు విగ్రహమునకు, కోట్ల విజయభాస్కరరెడ్డి గారి విగ్రహమునకు,శ్రీ కృష్ణదేవరాయల విగ్రహమునకు, కె.యి.మాదన్న విగ్రహమునకు, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహమునకు పూలమాలతో నివాళులు అర్పించారు అనంతరం ఇంటికి చేరుకున్న ధర్మవరం మన్నే సుబ్బారెడ్డికి కుటుంబ సభ్యులు సాంప్రదాయంగా ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ మీటింగ్ లో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ...నేను ఒక రైతు బిడ్డ గా నాకు లభించిన హొదా గత 3సంవత్సరాలుగా నా వెన్నంటి ఉన్నా తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు వలనే వచ్చిందని నేను ఎంతో గర్వపడుతున్నాని అన్నారు. నన్ను %చీణూ% ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి , మంత్రులకు, సహాయ సహకారాలు అందిన జిల్లాలోని ఎమ్మెల్యేలకు, ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. నేను రాష్ట్ర అభివృద్ధి కొరకు, డోన్ నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ బలోపేతానికి కృషి చేస్తూ , టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ





శ్రీనివాసులు, ధర్మవరం మన్నే చిన్న నాగిరెడ్డి, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జున యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, డోన్ పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ అడ్వసర్ మధుసుదన్ గౌడ్ , యువ నాయకులు ధర్మవరం మన్నే భరత్ రెడ్డి, బేతంచేర్ల పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నాం చంద్రశేఖర్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐటీడీఏ కి అదనపు నిధులు కేటాయించండి - ఎమ్మెల్యే చిర్రి .

**అక్షర విజేత / బుట్టాయిగూడెం.**

ఆంధ్ర ప్రదేశ్ సచివాలయం నందు ట్రైబల్ మినిస్టర్ గుమ్మడి సంధ్యారాణి ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని ఐటీడీఏ కార్యాలయానికి నూతన పిఓ ను నియమించాలని కోరామని తెలిపారు. ఐటీడీఏ ను గత పాలకులు నిర్వీర్యం చేశారని , ఆ లోటును భర్తీ చేయడానికి అదనపు నిధులు కేటాయించమని కోరారు. డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చెయ్యమని, అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో చాలామంది నిరుద్యోగ యువతీ యువకులు ఉన్నారని, వారి కోసం ఐటీడీఏ నందు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి , వారికి సరైన శిక్షణ ఇవ్వగలిగితే మంచి నైపుణ్యం గల ఉద్యోగులు తయారవుతారని వ్యాఖ్యానించారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సీ విషయం పై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రిని కోరారు. మినిస్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి , జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అనంతపల్లిలో ఘనంగా జ్యోతి ఊరేగింపు.



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామం లో శివాలయం పీఠం భవాని భక్తులు శుక్రవారం దుర్గమ్మ కు చాందిహెూమం, జ్యోతి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు గురు భవానిలా ఆధ్వర్యంలో మేళతాళలలో అంగరంగ వైభవంగా గ్రామంలో జ్యోతి కాంతులతో ఊరేగుతూ గ్రామం లో ఉన్న ఆలయాలకు వెళ్లారు.అనంతరం అమ్మవారి చరణాలతో ముందుకు కొనసాగారుఈ కార్యక్రమం లో సుమారు 200 మంది భవాని మాలదారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం...

**జిల్లా ప్రజా రవాణా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్..వి.ఆర్. వరప్రసాద్....**

**అక్షరవిజేత,భీమవరం:**

ది. 27 సెప్టెంబరు 2024 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జిల్లా కార్యాల యంలో జిల్లా ప్రజా రవాణా అధికారిగా ఎన్..వి.ఆర్. వరప్రసాద్ బాధ్యతలు చేప ట్టారు, కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ ఎల్. గీతా వాణి, నరసాపురం డిపో మేనేజర్ ఎస్. సుబ్బన్న రెడ్డి, తణుకు డిపో మేనేజర్ ఎస్. గిరిధర్ కుమార్, తాడేపల్లిగూడెం డిపో మేనేజర్ వై. సత్యనారా యణమూర్తి, భీమవరం డిపో అసిస్టెంట్ మేనేజర్ వై సురేష్, జిల్లా ఎకౌంట్స్ ఆఫీసర్ ఎస్వీ రావు, జిల్లా షెడ్యూల్ సెల్ ఇంచార్జ్ ఆర్. బాలసుబ్రమ ణ్యం, పి ఆర్. ఓ రావి రావి కుమార్ మరియు కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభా కాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రయాణికుల అవస రాల మేరకు బస్సులను నడు పుతూ ప్రజలకు ఆర్టీసీ సేవల ను మరింత చేరువ చేయడా నికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. రానున్న దసరా పండుగను పురస్క రించుకొని సొంత గ్రామాలకు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రయాణికుల రద్దీని బట్టి తగినన్ని బస్సులు నడుపు టకు ప్రణాళిక సిద్ధం చేసి ముందుకు వెళతామని ఆయ న తెలియజేశారు.డిపో మేనే జర్లు ఇతర పరిపాలనా సిబ్బం ది, డ్రైవర్లు, కండక్టర్లు, మెకాని క్ లు, సెక్యూరిటీ సిబ్బంది అం దరి సహకారంతో జిల్లా అభి వృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియ జేశారు.



# క్రీడ పోటీలలో జిల్లా స్థాయి ఎంపిక.... ఔత్సాహిక క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ...

**అక్షర విజేత కోటనందూరు.**

నైజం.చదువైనా..ఆటైనా..పాటైనా తట్టిలేపి మీకు నేనున్నానన్న భరోసా ఇచ్చే యువతేజం దూలం మురళి.మండల కేంద్రంలో అందరివాడు నిరూపించుకునే సహృదయుడు జిల్లా తెలుగు యువత సెక్రటరీ దూలం మురళి.చేతనైన సాయం చేస్తూ అందరి నోటా శభాష్ అనిపించుకున్నారు.తాజాగా క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను తట్టిలేపి వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్నికి ప్రొత్సహించారు.మండల స్థాయి గ్రిగ్ పోటి ల్లో సత్తా చాటి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, చెస్ పోటీల్లో తొండంగి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు వీరికి జిల్లా తెలుగు యువత సెక్రటరీ దూలం మురళి జెర్సీలు స్పాన్సర్ చేసారు.ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య... దూలం మురళి స్పాన్సర్ చేసిన జెర్సీలు విద్యార్థులకు అందజేసారు . విజేతలను అభినందించిన ఎమ్మెల్యే యనమల దివ్య భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే యనమల దివ్య ఆకాంక్షించారు.



## ఉండి రఘు రామ కృష్ణం రాజు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి

**అక్షరవిజేత,భీమవరం:**
గత కొన్ని రోజులు క్రితం ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురా మ కృష్ణంరాజు అనుచితంగా ప్రవర్తించి అంబేద్కర్ చిత్రప టాన్ని కర్ర ఊపి చింపి వేసి అంబేద్కర్ చిత్రపటాన్ని తొక్కిం చిన సందర్భంలో సదరు పార్టీ వారు కేరింతలతో అంబేద్కర్ ని అవమానపరిచేలా ప్రవర్తిం చిన రఘు రామ రాజు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఎఫ్ఐఆర్ నమోదు చెయ్యాలని యునై టెడ్ అడ్వకేట్ లు నిరసన తెలియజేసినారు ఈ కార్యక్ర మంలో భీమవరం యునైటెడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేతల.సుందర్రావు జనరల్ సెక్రెటరీ బరువు విజయ్ కుమార్ బాబు వైస్ ప్రెసిడెంట్ కాటన్ స్టాన్లీ రాజు బడుగు అశోక్ బాబు డీ.కే.బి .ప్రకాష్ తాళ్లూరి. మధు, రొక్కల సుబ్బయ్య, దానం. విద్యా సాగర్ ,సల్లాబత్తుల .బెనర్జీ సిహెచ్ .సూర్యనారాయణ కందికట్ల .నాగరాజు, సేలం విజయ్ కుమార్ ఆర్. శ్రీనివా సరావు, గుంటి. ప్రభువు పాకెర్ల .శ్రీనివాస్, ఎర్రగపాటి చిన్న రెడ్డి, నార్కె డిమిల్లి. సుదీర్, పులిదిండి.అంబేద్కర్ పిల్లి.అమూల్యరావు, కే.సి.రాజు, పిల్లి. పోతురాజు, బంటుమిల్లి.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## అరట్లకోట ఎంఎంబి చర్చి పాస్టర్ గా జయనాధ్ కుమార్ నియామకం

**అక్షరవిజేత,పాయకరావుపేట.**
మండలంలోని అరట్లకోట ఎఎంబి (అప్పారావు మెమోరియల్ బాప్టిస్ట్) చర్చి పాస్టరుగా జి జయనాధ్ కుమార్ నియమితులయ్యారు. ఇప్పటివరకూ ఈ చర్చిలో దాదాపు 13 సంవత్సరాలపాటు పాస్టరుగా పనిచేసిన కె సుధాకర్ రాజు ఇటీవల స్వచ్ఛందంగా సంఘ కాపరి విధుల నుంచి విరమణ తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో కాకినాడ జిల్లా, కరప మండలం, అరట్లకట్ట గ్రామానికి చెందిన పాస్టరు జయనాధ్ కుమార్ ను సంఘ కాపరిగా నియమించారు. జయనాధ్ కుమార్ విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో ఎమ్ బి ఎ (హెచ్ ఆర్) చదివారు. అనంతరం మద్రాసులోని థియోలజికల్ సెమినార్ మరియు కాలేజీలో నాలుగు సంవత్సరాలు బిడి (బ్యాచిలర్ ఇన్ డివినిటీ) విధ్యను అభ్యసించారు. ఆ తరువాత అరట్లకట్టలో గల "న్యూ హెూప్ బాప్టిస్ట్ చర్చి" లో ఏడాదిపాటు అసిస్టెంట్ పాస్టరుగా పని చేస్తూ అక్కడ నుంచి ప్రస్తుతం అరట్లకోట ఎఎంబి చర్చిలో పాస్టరుగా పని చేసేందుకు నియమితులయ్యారు. పాస్టర్ జయనాధ్ కుమార్ కు గన్నవరం మండలం, అల్లాపురం గ్రామానికి చెందిన పాస్టర్ రమేష్ పాల్, పద్మజ దంపతుల కుమార్తె కుసుమ ప్రియదర్శినితో 2023 నవంబరు 1 న వివాహం జరిగింది. వీరికి నెల రోజుల వయస్సు గల బాబు ఉన్నాడు. కుసుమ ప్రియదర్శిని విజయవాడ దగ్గర ఉన్న గన్నవరం " ఉషా రామా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ " లో బి. టెక్ చదివారు. ఆమె సొంతంగా "ఎ కె ప్రియదర్శిని" అనే యూ ట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తూ భర్త జయనాధ్ కుమార్ తో కలసి దేవుని పరిచర్య చేస్తున్నారు. పాస్టరు జయనాధ్ కుమార్ తండ్రి జి సత్యనారాయణ ఎమ్ఎ, ఎమ్ఎ, ఎమ్ఎ (త్రిబుల్ ఎమ్ఎ), బి. ఇడి చదివారు. ప్రస్తుతం మారేడుమిల్లిలో ఉన్న ఎపి ఆర్ జె సి కాలేజీలో ప్రిన్సిపాల్ గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. తల్లి మెర్సీ ఎమ్ఎ., బి.ఇడి చదివి తెలుగు, షోషల్ టీచరుగా పనిచేశారు. ప్రస్తుతం ఆమె కూడా దేవుని పరిచర్యలో కొనసాగుతున్నారు. ఈ సంధర్భంగా పాస్టర్ జయనాధ్ కుమార్ మాట్లాడుతూ... అరట్లకోట ఎఎంబి చర్చిలో దైవ సేవకుడుగా పని చేసే అవకాశం కలిగినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ కార్యవర్గం, విశ్వాసులు, యూత్ సభ్యులు అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటూ దేవుని సేవ చేస్తానని, సంఘ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తానని చెప్పారు. సంఘ సభ్యులకు ఎటువంటి ప్రార్ధనా అవసరములు వచ్చినా తన సెల్ నెంబరు 8125984782 కు ఫోన్ చేస్తే వారి కోసం ప్రార్ధన చేస్తానని పాస్టరు జయనాధ్ కుమార్ తెలిపారు.



## మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ ఆధ్వ ర్యంలో ధర్నా...

**అక్షరవిజేత, పాలకొల్లు:**
కార్యక్రమంలో నల్లి రాజేష్ , గుమ్మాపు సూర్య ప్రసాద్ మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం కాళ్ళ మండలం ఏలూరుపాడు లో డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీ ని ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు తొలగించిన విషయం అందరికీ తెలిసిందే ఈ విషయమై గత వారం రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు ధర్నాలు చేస్తున్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు ఇస్తున్న ప్రభుత్వం ఎప్పటికీ పట్టించు కోకపోవడం చాలా దారుణ మని రఘురామ కృష్ణం రాజును ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించి పార్టీ నుంచి సస్పెండ్ చేసి ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ విషయంలో గవర్నర్ కలగజేసుకుని ఆయనపై వేటు వేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు ఎమ్మెల్యే ఒక బాధ్యతా యుతమైన పదవిలో ఉండి కుల మతాలను రెచ్చగొట్టి విధ్వంసం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు ఈ కార్యక్ర మంలో పివి రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు వరప్రసాద్ నల్లి రాజేష్ కమిటీ జిల్లా అధ్యక్షులు గుండె నగేష్ బాబు రాష్ట్ర కార్యదర్శులు విప్పర్తి ప్రభాకర్ మోకా నరసింహారావు జిల్లా ఉపాధ్యక్షులు సరెళ్ళ శ్రీనివాస్ జిల్లా కార్యదర్శులు తండా ఇసాక్ రాజు నల్లి సంజీవరావు విప్పర్తి నవీన్ పాలపర్తి కృపానాథ్ బద్ద అంతర్వేది బత్తుల కృష్ణ పోనుకుమట్ల వీరస్వామి మట్ట చంద్రశేఖర్ మద్ద చంద్రకళ కొర్రపాటి వీరస్వామి ఉప్పే పండు బాబు గుర్రపు నాగరాజు గరిక చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.




## ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం తెలిపిన రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు.

**అక్షర విజేత, గోకవరం.**
గత పాలకులు తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేసి అపవిత్రం చేసినందుకు గాను, రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా గోకవరంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద దీక్షను చేపట్టారు. ఈ దీక్షకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని గత పాలకులు కల్తీ చేసి, కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బ తీశారన్నారు. దీనికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన దేశంలోని అన్ని కుల, మతాలను, ధర్మాన్ని కాపాడుతూ, విశిష్టమైన సేవలు అందిస్తున్నారని, అటువంటి లక్షణాలు కలిగిన మరో వ్యక్తి ఎవరైనా మన రాష్ట్రంలో ఉన్నారంటే, అది మన జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాత్రమేనని అన్నారు.ఈ రోజు శ్రీవారి లడ్డు ప్రసాదములో ఎన్నడూ లేని విధంగా అపరాధం చోటు చేసుకుందని, అపరాధాన్ని ప్రక్షాళన చేయడంలో పవన్ కళ్యాణ్ తీసుకున్న చొరవ, ఆయన ధర్మం కోసం నిలబడిన తీరు అభినందనీయం అన్నారు. రాబోయే కాలంలో నరేంద్ర మోడీ, అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్, తర్వాత మన భారతదేశానికి ప్రధానమంత్రి అయ్యేవారు ఎవరైనా ఉన్నారంటే అది పవన్ కళ్యాణ్ మాత్రమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు, విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, పాల్గొన్నారు.



## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అంజూరులో ఘనంగా ప్రారంభం




**అక్షర విజేత కెవిబిపురం**
విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కేవీబీ పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి రామా%శీ% జూలనాయుడు అన్నారు. శనివారంకెవిబి పుర మండలం అంజూరు ఉన్నత పాఠశాల ఆవరణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఉదయం 10 గంటలకు ప్రారంబించారు తర్వాత నేతలు అధికారులు బాల బాలికలు తో మాట్లాడుతూ చదువు ఎంత అవసరమో ఆటలు కూడా అంతే అవసరమని ఆరోగ్యంతో పాటు విద్యను అలవర్చుకొనుట మంచిదని విద్య ఉన్నచోట లక్ష్మీదేవి ఉంటుందని పి టి ఉష పుల్లల గోపీచంద్ సచిన్ టెండూల్కర్ లాంటి ఎంతోమంది ఆటలలో రాణించిన వారి అదేవిధంగా బాగా చదువుకొని ఆటలలో రాణించి పాఠశాలకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు అదేవిధంగా ఎంఈఓ 2 రవికుమార్ గారు మాట్లాడుతూ అంజూరు పాఠశాలలో క్రమశిక్షణ తో పాటు విద్య ఆటలో అన్నిటిలో ముందున్నారని ఈరోజు ఈ కార్యక్రమాన్ని మీ పాఠశాలలో జరిపించడం పాఠశాల ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ క్రీడల్లో ఎన్నికైన వారు జిల్లా స్థాయిలో పంపిస్తారని తెలియజేశారు మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ చైర్మన్ అవసరం సురేష్ రెడ్డి మాట్లాడుతూ విద్య రానివారు వింత పశువు అన్నారు మన పెద్దలు అదేవిధంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులు కూడా విద్యు తో పాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తులో ఉద్యోగాలకు ఎంతో ఉపయోగ ఉంటుందని ఆ రోజుల్లో చదువుకోవాలంటే పెనుబారంగా ఉండేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు తెలిపిన విధంగా తల్లికి వందనం ప్రతిబిడ్డకి 15000 రూపాయలు ఇస్తారని తప్పక హాజరు శాతం వుండాలని తెలియజేసారు ప్రధానోపాధ్యాయులు మురళి గారు మాటా డుతూక్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి ప్రతి విద్యార్థి మంచి మార్కులతో పాసై ఆటలలో రాణించి భవిష్యత్తులో మంచి స్థాయికి రావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కెవిబి పుర మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు ఎం ఈ ఓ రవికుమార్ తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు మురళి అంజూర్ పాఠశాల చైర్మన్ ఆనంద్ రెడ్డి వైస్ చైర్మన్ సురేష్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామ కమిటీ అధ్యక్షులు గోపి రెడ్డి పాల్గొన్నారు

## దసరా మహెూత్సవ పోస్టర్ ను ఆవిష్కరణ... మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్....

### ప్రతిరోజూ బాల త్రిపుర సుందరి దేవికి ప్రత్యేక అలంకరణలు...

**అక్షరవిజేత,భీమవరం:**
భీమవరం మెంటే వారి తోటలోని శ్రీవిజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి దేవి దేవస్థానంలో వచ్చేనెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగనున్న దేవి శరన్నవరాత్రి మహెూత్సవ బ్రోచర్, పుస్తకాలను మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ వివరాలను మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ కు వివరించారు. బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వచ్చే నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహెూత్సావాలు నిర్వహిస్తున్నామని, అమ్మవారికి 3న బాల త్రిపురసుందరీ దేవి. 4వ గాయత్రి దేవి, 5న అన్నపూర్ణ దేవి, 6న లలితా త్రిపుర సుందరీ దేవి. 7న మహా చండీ, 8న మహాలక్ష్మి దేవి, 9న సరస్వతి దేవి, 10న దుర్గాదేవి, 11న మహిషాసుర మర్ధినిదేవి, 12న రాజ రాజేశ్వరి దేవి అలంకరణ చేస్తామని, 14న గ్రామోత్సవం, 17న అన్న సమారాధన నిర్వహిస్తామని తెలిపారు. మద్దాల సత్యనా రాయణ, నైనాల సెట్టి లీల, సమతం తాతాజీ, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# రావులపాలెం పదవి బాధ్యతలు చేపట్టిన టౌన్ సిఐగా శేఖర్ బాబు...



**అక్షరవిజేత,రావులపాలెం:**
రావులపాలెం టౌన్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎం.శేఖర్ బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం దేవరపల్లి ఇన్చార్జి సిఐగా పనిచేస్తున్న ఆయన బదిలీపై రావులపాలెం టౌన్ సిఐగా నియమితులయ్యారు. శేఖర్ బాబు గతంలో ఆత్రేయ పురం, ఆలమూరు ఎస్సైగా పనిచేసారు. ప్రస్తుతం ఇక్కడ ఇన్చార్జి సిఐగా పనిచే స్తున్న జేమ్స్ రత్నప్రసాద్ ఎస్పీ కార్యాలయానికి వి.ఆర్ కి వెళ్లారు.

# సివిల్ చదివాను హెచ్ఆర్ గా పనిచేస్తున్నాను ...ఎస్ ఆర్ కె ఆర్ పుర విద్యార్థిని సత్య సుందరి....



**అక్షరవిజేత,భీమవరం:**
పట్టుదల, హార్డ్ వర్క్ మంచి స్కిల్స్ ఉంటే ఏ ఇంజనీరింగ్ బ్రాంచ్ లో చదివిన ఉన్నత స్థానానికి వెళ్ళవచ్చని సివిల్ ఇంజనీరింగ్ చదివి ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థలో హెచ్ఆర్ గా పనిచేస్తున్న ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థిని, ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థలో హెచ్ఆర్ గా పనిచేస్తున్న ఎన్ సత్యసుందరి పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల " గూగుల్ డెవలపర్ గ్రూప్స్" బృందం ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి గూగుల్ డెవలపర్ ఫ్యాకల్టీ అడ్వైజర్ అనన్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సత్య సుందరి మాట్లాడుతూ గూగుల్ డెవలపర్ గ్రూప్ లో చేరటం వలన అంతర్జాతీయ స్థాయిలో సెమినార్లు వర్క్ షాప్ లు హ్యాకత్లాన్లు వంటి వాటిలో భాగస్వామ్యం కావచ్చు అని ఆమె పేర్కొన్నారు. వీటితోపాటు కళాశాల స్థాయిలో టోస్ట్మాస్టర్ ఇంటర్నేషనల్ క్లబ్ లో తాను మొదటి సంవత్సరమే చేరినట్లు పేర్కొన్నారు. భరతనాట్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించినట్లు చెప్పారు. ఇన్ని రంగాలలో తాను విజయం సాధించటానికి ఫ్యాకల్టీ అందించిన ప్రోత్సాహం వివిధ క్లబ్బుల్లో భాగస్వామ్యం కావడం వలన కమ్యూనికేషన్ స్కిల్స్ టెక్నికల్ స్కిల్స్ డెవలప్ చేసుకుని ఇంతటి ఉన్నత స్థానానికి ఎదిగినట్లు చెప్పారు. అందుకు అప్పటి సివిల్ ఇంజనీరింగ్ హెడ్, ప్రస్తుత కళాశాల డైరెక్టర్ డాక్టర్ జగపతి రాజు అందిం చిన సహకారం మరువ లేనిది అన్నారు. గ్రూపు ఏదైనా ప్రతిభ ఉంటే ఎంతటి ఉన్నత స్థానాని కైనా ఎదగ వచ్చని ఆమె విద్యా ర్థులకు హితవు చెప్పారు. ఈ సంద ర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లా డుతూ సత్య సుందరి టోస్ట్ మాస్టర్ ఇంటర్నేషనల్ ఏపీ రీజన్ లో రన్నరప్ గా నిలిచి జాతీయ స్థాయి అవార్డు పొంది కళాశా లకు మంచి ఖ్యాతి తీసుకొచ్చిం దని పేర్కొన్నారు. ప్రతిభ ఉంటే ఏ ఇంజనీరింగ్ గ్రూపులో చదివిన ఉన్నత స్థానానికి ఎదగవచ్చునని ఒక రోల్ మోడల్ గా సత్య సుందరి నిలుస్తుందని ఆయన పేర్కొ న్నారు.కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణం రాజు మాట్లాడు తూ ఎక్కడా లేని విధంగా మన కళాశాలలో క్లబ్స్ తో పాటు ఐడియా ల్యాబ్ టెక్నాలజీ సెంటర్ నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని వాటిని సద్విని యోగం చేసుకొని విద్యార్థిని విద్యార్థులు మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన సూచించారు. కార్య క్రమంలో టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ ఎన్ గోపాలకృ ష్ణమూర్తి, కంప్యూటర్ సైన్స్ అండ్ డిజైన్ ( సి ఎస్ డి) విభాగం ఇన్చార్జి హెడ్ డాక్టర్ ఎం సురేష్ బాబు, జి డి జి ఫ్యా కల్టీ అడ్వైజర్ అనన్య తది తరులు పాల్గొన్నారు.

# తణుకు దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా...



**అక్షరవిజేత,తణుకు:**
తణుకు దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళితుల మీద జరుగుతున్న దాడులకు ఎదుర్కొనే విధంగా తణుకు నియోజకవర్గ ఇరగవరం మండలం పలు గ్రామాలను పెద్దలతో మాట్లాడుతున్న ఆల్ ఇండియా ఫుల్ అంబేద్కర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు న్యాయవాది పొట్ల సురేష్ జై భీమ్ యూత్ అధ్యక్షులు పెనుమాల రాజేష్ కుమార్ బాంసప్ నాయకులు సిద్ధార్థ పడాల బాలు ఈ సందర్భంగా తణుకు మండలంలోని పలు గ్రామాలు పెద్దలను కలిసి వచ్చేనెల రెండవ తేదీన జరగబోవు దళిత ఐక్యవేదిక లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్ర మంలో అంబేద్కర్ సంఘ నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనంకు నిప్పంటించిన దుండగులు



**అక్షరవిజేత.రామకుప్పం:-**మండల కేంద్రంలోని రాములు గుడి ఎదురుగా ఉన్న కమ్యూనిటీ భవనంలో గురువారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనముకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారు వాహనము పూర్తిగా కాలిపోయి పెద్ద శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు అప్పటికే పూర్తిగా కాలిపోయింది పూర్తి వివరాలు పోలీసులు విచారణలో తెలియాల్సి ఉంది

## పట్టపగలే రెచ్చిపోతున్న మైనింగ్ మరియు మట్టి మాఫియా అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి ఐఏఎస్ ఫిర్యాదు చేసిన చిందనూరు నాగరాజు బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి



**అక్షర విజేత**
డి హిరేహాల్ డీ హిరేహాళ్ మండల ప్రాంతాల్లో గుట్టలు మాయం. పి ఎం నంబర్.147. సర్వే నంబర్ 294బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు మాట్లాడుతూ డీ హీరేహాల్ మండలంలోని జజరకల్ గ్రామంలో మైనింగ్ మరియు మట్టి మాఫియా చెలరేగుతోంది. ఈ ప్రదేశంలోభారీ యంత్రాలతో దరిదాపు 30 టిప్పర్లతో యథావిధిగా కొనసాగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలు దానికి తోడు అనుబంధంగా అక్రమంగా నడుస్తున్న క్రషర్ కార్యకలాపాలు. పట్టించుకోని రెవెన్యూ అధికారులు మైనింగ్ జియాలజీ అధికారులు.సహాయ సహకారాలు లేకపోతే అధికారులకు వాటాలు లేకపోతే ఇంత బరితెగించి పట్టపగలు అక్రమ కార్యకలాపా లు సాగడానికి వీలు ఉంటుందా. అని తెలిపారు దీనిపై అధికారులు ఎందుకు చర్య తీసుకోవట్లేదు. ఇలాంటి ఆగడాలెన్నో రాయదుర్గం నియోజకవర్గం లో జరుగుతున్న మైనింగ్ ఇసుక మాఫియా అధికారులు వత్తాసు పలుకుతున్నారా. మా దగ్గర ఉన్న అనేకమైన ఆధారాలతో త్వరలోనే మీడియా ముందుకు తీసుకొస్తామంటూ ఆయన తెలిపారు.అధికారులకు కూడా ఇప్పటికే ఈ విషయంలో కంప్లీట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.మైనింగ్ బ్లాస్టింగ్ కూడా జరుగుతున్నాయి. ఎటువంటి పర్మిషన్ లేకుండా ఇలాంటి అక్రమాలు ఎలా పాల్పడతారు. బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మార్వోకు. డి హీరేహాల్ ఎమ్మార్వో. కంప్లైంట్ కంప్లీట్ ఇవ్వడం కూడా జరిగిందన్నారు.వెంటనే చర్యులు చేపడుతాం అన్నారు కచ్చితంగా దీనిపై దృష్టి పెడతామన్నారు. కానీ అక్రమాలు ఇలాగే కొనసాగుతున్నాయి. కొనసాగితే. మేము ఖచ్చితంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం. అన్నారు స్పందించకపోతే న్యాయ పోరాటానికి సిద్ధమవుతామని ఆయన తెలియజేశారు. అవసరమైతే మొత్తం ఆధారాలతో హైకోర్టును సంప్రదిస్తామని తెలిపారు. ఇప్పటికైనా మైనింగ్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు దీనిపై వెంటనే చర్యులు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు కోరారు.సహజ వనరులు ఇలా దోచుకుంటూ పోతా ఉంటే. ప్రభుత్వానికి ప్రజలకు ఎంతో నష్టం జరుగుతుంది అన్నారు దీని వెనక ఉన్న అధికారులైతే కావచ్చు నాయకులు అయితే కావచ్చు. వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగింది. నియోజకవర్గంలో. ఇలాంటి అక్రమాలు. జరగకుండా చూడాలని దీని వెనక ఉన్న ప్రతి ఒక్కరినీ శిక్షించాలని. ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కుళ్లాయప్ప పట్టణ ఉపాధ్యక్షుడు జిలాన్ భాష సీనియర్ మహిళా నాయకురాలు కే రత్నమ్మ తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# దీపావళి బాణాసంచా గోడాన్ తనిఖీ కొవ్వూరు డిఎస్పి జి దేవకుమార్



**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం నల్లజర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దీపావళి పురస్కరించుకుని బాణసంచా గౌడన్ లను తెలికిచర్ల ప్రకాశరావుపాలెం ప్రాంతాలలో పరిశీలించిన కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ఎవరైనా అక్రమంగా బాణాసంచా సామాగ్రి తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన డిఎస్పిఇప్పటికే తమ సబ్ డివిజన్ పరిధిలో బాణసంచా తయారీ పై ప్రత్యేక నిఘా ఉందని తెలిపిన డీస్పీ. దీపావళి బాణాసంచా షాపులు నిర్వహించాలనుకునేదుకాణదారులు తప్పనిసరిగా లైసెన్సులకు దరఖాస్తు చేసుకోవాలని, లైసెన్సులు లేకుండా బానిసంచా సామాగ్రి అమ్మినట్లయితే జైలుకు పంపుతామనే హెచ్చరించిన డీస్పీ దేవకుమార్ ఆయన వెంట నల్లజర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ నక్క శ్రీనివాస్, ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.

## స్వర్ణాంధ్రప2047 మండల స్థాయి పోటీలు నిర్వహణ విద్యార్థులకు బహుమతులు ప్రధానం ఎంఈఓ ఎం తిరుమల దాసు, కె ఆర్ ఎస్ ఎస్ వి అప్పారావు



**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లిలో స్వర్ణాంధ్ర 2047 మండల స్థాయి .వ్యాస రచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో దేవరపల్లి శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి. ఎస్ చైతన్య. శ్రీ మొదటి స్థానం శ్రీ చైతన్య హై స్కూల్ దేవరపల్లి కి చెందిన ఎస్. సాయి ఆశ్రిత రెండవ స్థానం, దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్ రూపేష్ మూడవ స్థానము లో గెలుపొందారు..వక్తృత్వ పోటీల నందు శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి ఏ వైష్ణవి, మొదటి స్థానం ఎస్ లాస్య శ్రీ, రెండో స్థానం ఏఎస్ఎన్ఆర్ జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన విద్యార్థి టీ లావణ్య మూడవ స్థానంలో గెలుపొందినట్లు ఎంఈఓ లు ఎం తిరుమల దాసు, ఆర్ఎస్ వి వి అప్పారావులు తెలిపారు గెలుపొందిన విద్యార్థులకు అభినందనలను తెలియజేశారు వీరందరూ ఈనెల 30వ తేదీజిల్లా స్థాయి పోటీలు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జరుగుతాయని ఈ పోటీలకు తప్పక హాజరుకావాలని కోరారు.

## గణపవరం మండలంలో మాలమహానాడు రాష్ట్ర అధ్య క్షులు నల్లి రాజేష్ , నల్లి రాకీ బాయ్ , బుర్కా యేసు అధ్వర్యంలో ధర్నా...



**అక్షరవిజేత,గణపవరం:**
కార్యక్రమంలో నల్లి రాజేష్ మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం కాళ్ళ మండలం ఏలూరుపాడు లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీ ని ఉండి నియోజకవర్గ శాసన సభ్యులు తొలగించిన విషయం అందరికీ తెలిసిందే ఈ విషయమై గత వారం రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీ లు ధర్నాలు చేస్తున్న పోలీస్ స్టేషన్లో ఫిర్యా దులు ఇస్తున్న ప్రభుత్వం ఎప్పటికీ పట్టించు కోకపోవడం చాలా దారుణమని రఘురా మకృష్ణంరాజును ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించి పార్టీ నుంచి సస్పెండ్ చేసి ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ విషయంలో గవర్నర్ కలగజేసు కుని ఆయనపై వేటు వేయా లని ఈ సందర్భంగా మాట్లాడా రు ఎమ్మెల్యే ఒక బాధ్యతా యుతమైన పదవిలో ఉండి కుల మతాలను రెచ్చగొట్టి విధ్వంసం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు ఈ కార్యక్ర మంలో నల్లి రాజేష్ కమిటీ జిల్లా కార్యదర్సులు గారపాటి నానాజీ , తండా ఇసాక్ రాజు పాలపర్తి కృపానాథ్ పోనుకుమట్ల వీరస్వామి, మట్ట చంద్రశేఖర్ , గరికి పవన్ చంద్ర, గణపవరం మరియు నిడమర్రు మండ లాల సంకు దయాకర్, దాకే ఏసోపు, మంద్ర సురేష్, డొల్ల చిన్ని మరియు యువ కులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు